# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

- అంతా ప్రశాంతమని వివరించిన అధికారులు
- ఏజెన్సీలో గ్రామాల వారిగా 70-80 శాతం పోలింగు నమోదు
- సంతృప్తి వ్యక్తం, అధికారులను అభినందించిన కలెక్టర్ టిఎస్ దివాకర్
- మేడారం పోలింగు కేంద్రాల సందర్శన

3 లో



DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, డిసెంబర్ 12, 2025





# నమ్ముతాం దొర

## మనసున్న మారాజుకే పట్టం.. అభివృద్ధికే పీఠం..

- పార్టీలకతీతంగా ప్రజా తీర్పు
- అధికార పార్టీ అంచనాలకతీతంగా గెలుపు
- భారీ మెజారిటీ, 3,230 ఆధిక్యం..
- విభేదాలు లేని వ్యక్తిగా గుర్తింపు
- అందరినీ ఆప్యాయంగా పలకరించే స్వభావి
- మంత్రి సీతక్క ప్రచారం చేసిన ప్రయోజనం శూన్యం
- ఏటూర్ నాగారం కాకులమర్రి కైవసం
- బీఆర్ఎస్ విజయభేరి, శ్రీలతకి పట్టం
- రుణం తీర్చుకున్న ఆ ప్రాంత వాసులు
- విజయవంతంగా మూడోతరం వారసత్వం
- సీతక్క ఇలాఖాలో బీఆర్ఎస్ భారీ విజయం

2 లో

ములుగు జిల్లా ఏటూర్ నాగారం సర్పంచ్ ఎన్నికల పోటీలో బీఆర్ఎస్ అభ్యర్థి కాకులమర్రి లక్ష్మణబాబు సతీమణి శ్రీలత ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి గుడ్ల శ్రీలతపై 3,230 భారీ మెజారిటీతో విజయం సాధించి.. బీఆర్ఎస్ కు భారీ మెజారిటీతో గొప్ప విజయాన్ని అందించింది. మంత్రి సీతక్క ప్రచారం చేసినా ప్రయోజనం లేకుండా పోవడమే కాకుండా.. కాకులమర్రి వారసత్వం విజయ వంతంగా మూడోతరంలోనూ బీఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా శ్రీలత పోటీ చేసి విజయకేతనం ఎగుర వేసింది.. ఇదిలా ఉంటే.. మొత్తం 16 వార్డుల్లో 12 వార్డులు బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఇందులో ఒకటి ఏకగ్రీవం కాగా మిగతా 4 వార్డ్ లు కాంగ్రెస్ గెలుచుకుంది. ఇంత గొప్ప విజయాన్ని అందించిన ప్రజలకు గెలిచిన అభ్యర్థులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.. - మంగపేట, (డిడి9 వార్త)





# పల్లెల్లో ప్రలోభాల జోరు!

- ఊపందుకున్న ప్రచార హోరు
- ఎంత ఖర్చు అయినా పర్లేదు సర్పంచ్ కావాల్సిందే
- దావత్ లో పల్లె జనం ఖుష్
- ఓటర్ల తీర్పే కీలకం
- ఇంటింటికి తిరుగుతూ ప్రచారం
- ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో అభ్యర్థులు
- హామీల వర్షం కురిపిస్తున్న వైనం



పల్లెల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల రెండవ విడత ప్రచారం జోరుగా సాగుతోంది. సర్పంచ్ పదవి దక్కించుకోవాలనే పంతంతో వారిలో ఉన్న అభ్యర్థులు ఎంత ఖర్చుఐనా ససేమిరా అంటూ వెనకడుగు వేయడం లేదు.. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేలా హామీల వర్షం కురిపిస్తున్నారు. తమ వెంట తిరిగిన వారికి టీ, టిఫిన్లతోపాటు.. మధ్యాహ్నం సమయంలో బిర్యానీలు రెడీ చేస్తున్నారు. మొత్తం మీద రెండో విడత ఎన్నికల ప్రచారం రసవత్తరంగా సాగుతోంది.. - కాళేశ్వరం, (డిడి9 వార్త)

7 లో

# పోలీసుల సేవభావం ప్రశంసనీయం

ఎస్పీ సంకీర్త్

5 లో








# నమ్ముతాం దొర

## మనసున్న మారాజుకే పట్టం.. అభివృద్ధికే పీఠం..



- పార్టీలకతీతంగా ప్రజా తీర్పు
- అధికార పార్టీ అంచనాలకతీతంగా గెలుపు
- భారీ మెజారిటీ, 3,230 ఆధిక్యం..
- విభేదాలు లేని వ్యక్తిగా గుర్తింపు
- అందరినీ ఆప్యాయంగా పలకరించే స్వభావి
- మంత్రి సీతక్క ప్రచారం చేసిన ప్రయోజనం శూన్యం
- ఏటూర్ నాగారం కాకులమర్రి కైవసం
- బీఆర్ఎస్ విజయభేరి, శ్రీలతకి పట్టం
- రుణం తీర్చుకున్న ఆ ప్రాంత వాసులు
- విజయవంతంగా మూడోతరం వారసత్వం
- సీతక్క ఇలాఖాలో బీఆర్ఎస్ భారీ విజయం

**మంగపేట,12 డిసెంబర్ 12(డిడి9 వార్త):** తొలివిడత పంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా సాగాయి. ఈ నేపధ్యంలో జిల్లాలో రాష్ట్రంలో అందరి చూపు ఏటూర్ నాగారం మేజర్ పంచాయతీ పైనే పడింది. స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క సొంత జిల్లా కావడం సీతక్క సైతం ఐదు సార్లు ప్రచారం చేయడంతో ఈ ప్రాంతానికి అంతటి ప్రాధాన్యత సంతరించుకుంది. ఏటూరు నాగారంలో మొదట నుండి లక్ష్మణ బాబు గెలుపు తథ్యం అనే వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. అలాగే ఈ రోజు లక్ష్మణ బాబు సతీమణి శ్రీలత భారీ విజయంతో దుందుభి మోగించారు. ఏటూరు నాగరం మొదట సర్పంచ్ గా లక్ష్మణ బాబు తాత గోపాలరావు, రెండవ తరం వాళ్ళ నాన్న చక్రధర్రావు లు చేయగా.. ఇప్పుడు మూడో తరం శ్రీలత విజయం సాధించి సర్పంచ్ గా ఎన్నికయ్యారు. మంత్రి సీతక్క సైతం ప్రచారంలో పాల్గొని అభ్యర్థులకు ఉత్సాహాన్ని అందించిన కాకులమర్రి మేనియా ముందు అవి పెద్దగా ప్రభావం చూపలేదు అనే చెప్పుకోవాలి. అడిగితే కాదనని అతని నైజమే సమస్య అంటే నేను ఉన్న అంటూ అందరికీ చేరువయ్యే గుణమే, జనం గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ప్రత్యర్థులు లక్ష్మణబాబు పై చేసిన ఆరోపణలను ప్రజలు తిప్పికొట్టి అద్భుతమైన విజయాన్ని అందించారు.

### నమ్ముతాం దొర..

లోకల్ లో ఉండరు అని, పేద వాడికి ధనికుడికి మధ్యన పోటీ అని, దొరల పాలన మొదలవుతుంది అని చేసిన వ్యాఖ్యలను ప్రజలే తిప్పి కొట్టి మా దొర మాకే కావాలని మనసున్న వ్యక్తికి పట్టం కట్టామ ని అన్నారు. మొదటినుండి చెప్పినట్టు గానే ఏటూరు నాగారం ప్రజలు మంచి మనసున్న మారాజు మా దొర కాకుల మర్రి లక్ష్మణబాబు సతీమణి శ్రీలతనే గెలిపించుకున్నామని చేసు కుంటున్న సంబ రాలు అంబరాన్ని అంటుతున్నాయి. ఏటూర్ నాగారం లో ఏదైనా సమస్య వచ్చిందంటే ఆ(లక్ష్మణబాబు) ఇంటి తలుపు కొట్టడం ఆనవాయితీ గా మారింది. కొట్టిందే ఆలస్యం నేను ఉన్న అంటూ ముం దుకొచ్చే వ్యక్తిత్వం. ఏ రోజు ఏ పదవిని ఆశించకుండా చేసిన సహా యం ఈ రోజు అడగకుండానే విజయాన్ని వరింపజేసింది. అందరి మన్ననలను పొందారు. మండలంలో సైతం అత్యవసర అంబులెన్సు ఉచితంగా ఇచ్చి ఎంతో కొంత మండల అభివృద్ధికి తోడ్పడే వారు.. అంతే కాదు గెలుపు ఓటమిలు తో సంబంధం లేకుండా ఈ మధ్య కాలంలోనే ఆంజనేయ స్వామి విగ్రహాన్ని సైతం ప్రతిష్టేందుకు తీసుకొచ్చి నట్టు ఆ ప్రాంత వాసులు తెలిపారు. ములుగు జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉంటూ జిల్లాలో సైతం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి అందరి తో స్నేహభావం తో మెలిగి జిల్లాలో సైతం అందరికీ మరింత దగ్గరయ్యారు.



# పోలింగ్ కేంద్రాలను పరశీలించిన కలెక్టర్

- అంతా ప్రశాంతమని వివరించిన అధికారులు
- ఏజెన్సిలో గ్రామాల వారిగా 70 -80 శాతం పోలింగు నమోదు
- సంతృప్తి వ్యక్తం, అధికారులను అభినందించిన కలెక్టర్
- మేడారం పోలింగు కేంద్రాల సందర్శన

**ఏటూరునాగారం క్రైం డిశంబర్ 12 డిడి9 వార్త**

ఏజెన్సీలో పోలింగు కేంద్రాలను గురువారం కలెక్టర్ టిఎస్ దివాకర్ పరశీలించారు, మేడారాన్ని సందర్సించి పోలింగు కేంద్రాన్ని పరశిలించి తనిఖీచేశారు, వార్డుల వారిగా గదుల శుభ్రతను పోలింగు జరిగె తీరును పరశిలించి సంతృప్తిని వ్యక్తంచేశారు, అంతెకాకుండా అధికారుల పనితనాన్ని అభినందించారు, ఏజెన్సిలో గ్రామాల వారిగ పోలింగు శాతం 70 నుంచి 80 పోలింగు నమొదు కావడం ప్రజలు కూడ ఓటింగులొ పూర్తిగ బాగస్వాములు కావడం ఎంతొ బాగుంద న్నారు ప్రజలు అభివృద్దిని కోరుకుంటు న్నారని సూచించారు, ఏజెన్సి గ్రామాలలొ పోలింగు ఇంతప్రశాంతంగా జరగడం పట్ల హర్షం వ్యక్తంచేశారు.



# ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడిన రామగుండం పోలీస్ కమిషనర్

**మంథని డిసెంబర్ (11 డిడి 9 వార్త)**

గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు మంథని మండలం గుంజపడుగు ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడి ఆమె ఓటర్ గుర్తింపు వివరాలు, వార్డ్ సమాచారం తెలుసుకున్నారు. ఓటు ఎక్కడ పోలింగ్ బూత్ లో వినియోగించుకోవాలో తెలపడం జరిగింది. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే అక్కడున్న పోలీసు సిబ్బందిని సహాయం చేస్తారని సూచించారు.



వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు, ప్రతి ఓటరు స్వేచ్ఛగా, భయ భ్రాంతులు లేకుండా ఓటు వేయడానికి సమగ్రంగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు.

# గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాల సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్

- ఎన్నికల బందోబస్తు పర్యవేక్షణ... పోలింగ్ ప్రక్రియ పై ఆరా..

**మంథని డిసెంబర్ 11(డిడి 9 వార్త);**

రామగుండం కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంథని మండలం గుంజపడుగు, నాగారం, చిల్లపల్లి, వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణ, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సదుపాయాలను పరిశీలించారు. ఓటింగ్ తరువాత, కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి తరువాత కూడా ఎలాంటి అవాంఛనియా సంఘటనలు, గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.





ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతియుతంగా సాగుతున్నదా అనే అంశంపై ప్రత్యక్షంగా ఆరా తీసిన కమిషనర్, పోలింగ్ అధికారులతో మాట్లాడి అవసరమైన సూచనలు అందించారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సందర్భంలో ఓటర్లతో కూడా కమిషనర్ మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఎన్నికల శాంతి భద్రత కోసం పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, ఓటర్లు భయ భ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

# వేడుకలు ఊరేగింపులు నిషేధం..

- మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్

**మణుగూరు.డిసెంబర్11 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల మొదటి విడత ప్రక్రియ పూర్తవడంతో ఎన్నికలలో విజయం సాధించిన పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు మరియు వారి అనుచరులు ఎవరూ వేడుకలు,ఊరేగింపులు నిర్వహించరాదని మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్ స్పష్టం చేశారు. ఈ



నెల 17 వ తేదీ వరకు ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి వేడుకలు,ఊరేగింపులు నిర్వహించరాదని, కోడ్ నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు,అభ్యర్థులు,నాయకులు నియమాలను ఖచ్చితంగా పాటించాలని అధికారులు కోరారు.

# మేడారం పనులు ఆలస్యం చేయెద్దు..!!

- అదనపులేబర్ ను తెప్పించుకుని పనులువేగం పెంచాలె,,
- పనుల్లొ నాణ్యత ప్రమాణాలు ఉండాలె,,
- గద్దెల పనులు గడువులోగ పూర్తిచేయాలె,
- ఆలస్యంచేస్తె భక్తలకు ఇబ్బందు లు,,ఏర్పడును,,

**ఏటూరునాగారం క్రైం డిశంబర్ 11 డిడి9 వార్త**

మేడారం పనులు ఆలస్యం చేయెద్దని, నాణ్యతగా ఉఅడాలని కలెక్టర్ దివాకర్ టి ఎస్ అన్నారు, మేడారాన్ని సందర్సించి గద్దెల పనులను పరశీలించి ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెల్సుకున్నారు, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలపనులు ఏ మేరకు చేశారనెది క్షుణ్ణంగా పరశీలించి ఆర్ అండ్ బి అధికారులను అడిగితెల్సుకున్నారు, అదేవిదంగా పనుల్లొ వేగంపెంచాలని ఆదేశించారు, పనులు నాణ్యతగా ఉండాలని, డెడ్ లైన్ కు ముందుగా కావాలన్నారు, కూలీలను సరిపడా చూసుకుని పూర్తిచేయలన్నారు, నిర్లక్షం వీడాలని అప్పుడె పనులు ముందుకు సాగుతాయన్నారు ద్వజస్తంబాల్లొ గిరిజన సంప్రదాయం ఉట్టిపడెవిధంగా ఉన్నాయన్నారు, పనులుపూర్తయితె అదొకరకమైన కళగా ఉంటాయన్నారు రోడ్డుపనులు అట్లాగే ఉండటం భక్తులకు ఇబ్బందికరంగా ఉంటున్నాయన్నారు మేడారంలొ ఏ రోడ్డు చూసినా పనులు జరగడం ఏమాత్రం ముందుకు సాగకపోవడం బాగాలేదన్నారు మహజాతర సమీపిస్తుండగా భక్తులు ముందస్తు మొక్కులకు వస్తున్నారన్నారు అధుకారులు, కాంట్రాక్టర్లను పిలిసి మాట్లాడారు ఎంతచెపిపినా అదెతంతు అవలంబిస్తె బిల్లులను ఆపవలసి ఉంటుందని హెచ్చరించారు, వారంలోగా పనులపురోగతిని పరశీలిస్తామని సూచించారు అప్పటికి కూడ ఇదెతంతుగా వ్యవహరిస్తె ఉపెక్షించడం ఉండదన్నారు,ఈవారంలోగా మంత్రిపొంగులేటి వచ్చె అవకాశాలు ఉన్నాయన్నారు,పనులు ఈవిధంగా ఉంటె అందరి పరువు పోతుందన్నారు అంతెకాకుండా పూజారులు కూడ పూజలొ ఎదిరు చూస్తున్నారన్నారు డి,పి ఆర్ ఓ ,,,ఆర్ అండ్ బి అధికారులు, తదుతరులు





# నన్ను గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

- స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి సుశీల

**కన్నాయిగూడెం, డిడి9వార్త :**

కన్నాయిగూడెం మండల పరిధిలోని గుర్రెవుల గ్రామపంచాయతీలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి వాసంపెల్లి సుశీల(నరసింగరావు) విస్తృత ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి సుశీల మాట్లాడుతూ.. నాకు ఓటు వేసి గెలిపిస్తే గుర్రెవుల గ్రామంలో ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని అన్నారు. గ్రామంలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులు వివిధ గ్రూప్స్ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామపంచాయతీలో ప్రజల అండతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థి నా గుర్తు ఫుట్బాల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.వివిధ పార్టీలకు అతీతంగా ఉండమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# వీర్ పాల్ (బ్రహ్మీ) గెలుపు కోసం బ్రహ్మరథం పట్టిన గ్రామ ప్రజలు





**పెద్దపల్లి జిల్లా , డిసెంబర్ 11 (డిడి 9 వార్త):**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేడారం గ్రామం లోని గ్రామ సర్పంచి అభ్యర్థి మేడారం వీర్ పాల్ (బ్రహ్మీ) సత్తయ్య, తల్లి విజయమ్మ గ్రామంలో బైక్ ర్యాలీతో ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మేడారం వీరు పాల్ (బ్రహ్మీ) మాట్లాడుతూగ్రామ అభివృద్ధి ప్రజా సేవే లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి వీర్ పాల్ అన్నారు.ఈ సందర్భంగా మేడారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేడారం వీర్ పాల్ (బ్రహ్మీ) మాట్లాడుతూ నా పైన నమ్మకంతో నన్ను అభిమానిస్తూ ఆశీర్వదిస్తూ ప్రజలు నా వెంట ఉంటూఆయనా పైన నమ్మకంతో నన్ను అభిమానిస్తూ, ఆశీర్వదిస్తూ నా ప్రజలు నా వెంట ఉంటూ ఇంటింటా, గ్రామంలో బైక్ ర్యాలీతో వాడవాడల తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.అనంతరం మేడారం వీరు పాల్ (బ్రహ్మీ ) మాట్లాడుతూ గ్రామ ప్రజలందరు బ్యాట్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను కొరారు.గ్రామ అభివృద్ధి కొసం వచ్చానని, నిస్వార్థంగా పాలన అధికారిగా కాకుండా ప్రజా సేవకుడిగా, గ్రామ పాలన అధికారిగా కాకుండా, గ్రామ సిబ్బంది గా , గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధి దెయ్యం గా, గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మీ సేవకుడిగా ఎల్లవేళలా ఎవరికీ ఎపద వచ్చిన వారికీ నేను ఉన్నాను అంటూ ప్రజల సమస్య తన భుజంపై వేసుకుంటూ ప్రజా సేవకే అంకితం అంటూ మీ ముందుకు వస్తున్నాను అంటూ అభ్యర్థి మేడారం వీర్ పాల్ (బ్రాహ్మీ) తెలిపారు. అలాగే వికలాంగులను, వృద్ధులను,నిరుపేదలను కలిసి వారి సమస్యలు తెలుసుకొని తక్షణమే వారి సమస్యలను పరిష్కారం చేస్తానని, అందరికీ అందుబాటులోఉంటానని,ప్రజా సమస్యల పట్ల అనుభవం , పని చేసే తత్వం సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి ద్వారా గ్రామంలో సిసి రోడ్లు, మహిళ సంఘలకు భవనాలు, యువతి, యువకులకు గ్రౌండ్లో ఆడుకోవడానికి ఫుట్బాల్ కోర్టు, వాలీబాల్ కోర్టు, ఇందిరమ్మ ఇండ్లు, మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. రాబోయే కాలంలో మన గ్రామానికి మరెన్నో ప్రభుత్వ పథకాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో మాట్లాడి మన గ్రామానికి నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి మేడారం వీరు పాల్( బ్రహ్మీ )తెలిపారు.నన్ను కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ బలపరిచిన నాకు మి అమూల్యమైన ఓటు బ్యాటు గుర్తు పై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఒటర్లను మేడారం వీర్ పాల్ (బ్రహ్మీ) తన బ్యాటు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గ్రామప్రజలను కొరారు. ఈకార్యక్రమంలో గ్రామప్రజలు,కుల సంఘనాయకులు, బంధుమిత్రులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# పోలీసుల సేవభావం ప్రశంసనీయం

- **ఎస్పీ సంకీర్త్**

**భూపాలపల్లి డిసెంబర్ 11 ( డిడి9 వార్త )**

రేగొండ మండలంలోని పోలింగ్ కేంద్రంలో నడవలేని స్థితిలో ఉన్న వృద్ధుడిని వీల్‌చైర్‌పై పోలింగ్ కేంద్రం వరకు తీసుకెళ్లి సహాయం చేసిన డీఎస్పీ సూర్యనారాయణ, స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ సేవాభావం ప్రశంసనీయమని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రతీ ఓటరికి భద్రత, సౌకర్యం కల్పించడం తమ బాధ్యత అని ఎస్పీ పేర్కొంటూ, ప్రతి ఓటరు నిష్పక్షపాతంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశాం. ప్రజలకు అందుబాటులో ఉండేలా పోలీసులు నిరంతరం పనిచేస్తారు అని తెలిపారు.

ఎన్నికల ప్రక్రియలో మానవీయత, సేవాభావాన్ని ప్రదర్శించిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



# గంగారంలో విజయం సాదిం చిన బడెరజితరాంబాబు..!!

- **సర్పంచుగా గెలిచిన బడెరజిత రాంబాబుకు జనంనీరాజినాలు**
- **ఘనంగా ఊరిలో ఊరెగింపు చెసెను,**
- **ప్రజల రుణం సేవలతొ తీర్చు కుంటా,,**
- **ప్రజాసమస్యలు పరిస్కరిస్తా,,**

**ఏటూరునాగారం క్రైం డిశంబర్ 11 డిడి9 వార్త**

నాపై నమ్మకం ఉంచి నన్ను సర్పంచుగా గెలిపించిన ప్రజలనమ్మకాన్ని నిలబెట్టుకుంటాను అన్నారు బడెర జితరాంబాబు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చినందుకు పెరు,పేరున అభినందనలు తెలిపారు, గంగారం, ఇమ్మడిగుడెం, కాపువాడ, అన్నారం భూపతిపురం ప్రజలరుణం తీర్చుకోలేనిది మీవెన్నంటి ఉండి మీసేవల్లా నిలబడతాన్నారు, మీప్రతి అడుగులొ మేముంటాము మీప్రతీసమస్యలొ నిలబడుతాన్నారు ఎక్కడసమస్య వచ్చినా అక్కడ నేనుంటాను, అడుగడుగున అన్నివర్గాల ప్రజలు నీరజనాలు పలికారు వార్డుసభ్యుల సేవలు మరువలేనివన్నారు గ్రామాల అభివృద్ధికి పాటుపడుతాన్నారు గ్రామ గ్రామాన ఊరెగింపు చేసి సంబరాలు చేశారు,

# మళ్లీ గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా!

- **- సర్పంచ్ అభ్యర్థి చంద అరుణ-శంకర్ హామీ**

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 11 : (డిడి 9 వార్త);**

సబ్బితం గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థి చంద అరుణశంకర్ , గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ గత పాలనను గుర్తు చేస్తూ, సబ్బితం గ్రామ ప్రజలకు కీలకమైన హామీలు ఇచ్చారు.

**గతంలో అభివృద్ధి చేసి చూపించాం...**

సర్పంచ్ అభ్యర్థి చంద అరుణశంకర్ మాట్లాడుతూ, తాను గతంలో సర్పంచ్‌గా పనిచేసినప్పుడు సబ్బితం గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, అనేక మౌలిక వసతులను కల్పించామని గుర్తు చేశారు. మా పాలనలో గ్రామం ప్రగతి పథంలో నడిచిందని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి చూపించాం అని వారు గట్టిగా చెప్పారు.

**గ్రామ అభివృద్ధి బ్రష్టు పట్టింది...**

తమ తర్వాత ఎన్నికైన సర్పంచ్‌ల పాలనలో గ్రామం తీవ్రంగా వెనుకబడిందని, అభివృద్ధి కుంటుపడిందని చంద అరుణశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యలో వేరే వాళ్లు సర్పంచ్‌గా గెలిచి, గ్రామాన్ని పూర్తిగా బ్రష్టు పట్టించారని, కనీస సౌకర్యాలు కూడా కరువయ్యాయి అని ప్రజల సమస్యలు పట్టించుకునే నాథుడే లేకపోయారు అని ఆయన ప్రస్తుత పరిస్థితిని విమర్శించారు.

**ప్రతి హామీ నెరవేరుస్తానని హామీ...**

ఈ నేపథ్యంలో, రాబోయే ఎన్నికల్లో తనకు మరోసారి అవకాశం ఇస్తే, గ్రామాన్ని మళ్లీ అభివృద్ధి బాట పట్టిస్తామని వారు ప్రజలకు హామీ ఇచ్చారు. మీరు నన్ను గెలిపిస్తే, గతంలో మాదిరిగానే ప్రతి హామీని నెరవేరుస్తాను, సబ్బితం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాది అని, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాను అని చంద అరుణశంకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సబ్బితం గ్రామంలోని ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకే వేసి గెలిపించగలరని కోరారు.



# కోడ్ ముగిసే వరకు విజయోత్సవాలు నిషేధం

**- ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**భూపాలపల్లి డిసెంబర్ 11 ( డిడి 9 వార్త )**

ఎన్నికల ఫలితాలు వచ్చినా ర్యాలీలు, బైక్, శోభాయాత్రలు పూర్తిగా నిషేధం అని ఎస్పీ సంకీర్త్ అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో మూడు దశల పంచాయతీ ఎన్నికల పూర్తి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోనే కొనసాగుతుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పేర్కొన్నారు. తొలి దశ ఫలితాలు వచ్చినా గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజేలు వంటి వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. కోడ్ కొనసాగుతున్నంత కాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాల్సిందే అని అన్నారు.

నియమాలను అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు.

ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత. శాంతియుత వాతావరణం కోసం ప్రజలు, నాయకులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు.






## ఓటుహక్కు వినియోగించుకున్న పాయం దంపతులు..

**మణుగూరు.డిసెంబర్11 (డి డి 9వార్త)**

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దంపతులు మణుగూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఎమ్మెల్యేతో పాటుగా అభిమానులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## వెంకటాపురంలో కాంగ్రెస్ జెండా ఎగిరింది

- **157 ఓట్ల మెజారిటీతో మడకం మూలమ్మ విజయం**

**అశ్వాపురం, డిసెంబర్ 11 (డిడి9 వార్త):**

అశ్వాపురం మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మడకం మూలమ్మ ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ కార్యకర్తల సమిష్టి కృషి, ప్రజల మద్దతుతో మూలమ్మ 498 ఓట్లు సాధించి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు.

పోటీలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సోయం లక్ష్మి 341 ఓట్లు సాధించగా, మడకం మూలమ్మ 157 ఓట్ల మెజారిటీతో విజయాన్ని దక్కించుకున్నారు.

**వార్డుల్లోనూ కాంగ్రెస్ ఆధిపత్యం**

ఈ గ్రామ పంచాయతీలో మొత్తం 8 వార్డులు ఉండగా, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 5 వార్డుల్లో విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 3 వార్డుల్లో గెలుపొందారు. సర్పంచ్ పదవితో పాటు వార్డుల్లోనూ కాంగ్రెస్ పార్టీ మెరుగైన స్థానాన్ని పొందడం పట్ల ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

**విజయానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు**

విజయం అనంతరం మడకం మూలమ్మ గారు మాట్లాడుతూ... ఈ విజయం కేవలం తన ఒక్కరిదే కాదని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, సోదరిమణులు, ఓటర్ మహాశయులు అందరూ కలిసికట్టుగా కృషి చేసిన ఫలితమే అని పేర్కొన్నారు. పార్టీ ఘన విజయం సాధించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఆశీర్వదించండి.. అందుబాటులో ఉంటా

- **బ్యాట్ గుర్తుకి ఓటేసి గెలిపించండి.**
- **వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి తాటి సరస్వతి.**

**డిసెంబర్ 11 డిడి 09 వార్త వెంకటాపురం.**

అవకాశం కల్పించండి ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ అభ్యర్థి తాటి సరస్వతి వెంకటాపురం గ్రామంలో ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థులకు గుర్తులు కేటాయించిన అనంతరం.. గడపగడపకు ప్రచారం చేస్తూ జనంతో మమేకమై ప్రభంజనంలా దూసుకు వెళ్తున్నారు .ఎన్నికల్లో తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటేయండి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలుపుతున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే సహకారంతో మండలంలోని అభివృద్ధిలో వెంకటాపురం గ్రామాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతానని.. ఆమె హామీ ఇచ్చారు. గ్రామంలోని నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందు ఉంటానని అన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన పింఛన్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. డ్రైనేజీలు నిరంతరం శుభ్రం చేయించడం, నిరుపేద ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తానని అన్నారు. గతంలో కూడా సర్పంచ్ గా చేసిన అనుభవం తనకు ఉందని.. స్థానిక సమస్యల పైన అవగాహన ఉండడం కలిసి వచ్చే అంశం అని, కచ్చితంగా తాను గ్రామ ప్రజలందరి సహకారంతో సర్పంచ్ గా గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జిడికే 11 ఇంక్లైన్ లో ఘనంగా 56 వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 11 (డిడి 9 వార్త):**

అర్జీ 1 ఏరియా జీడికే 11 ఇంక్లైన్ నందు సింగరేణి స్థాయి 56 వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు నిర్వహించడం జరిగినది. ఇట్టి రక్షణ పక్షోత్సవాలకు ముఖ్య అతిథులుగా సాయిబాబు జియం (సేఫ్టీ) కార్పోరేట్, తనిఖీ కన్వీనర్ శ్రీ సైదులు జియం ఎన్విరాన్మెంట్ కార్పోరేట్, అర్జీ.1 జియం శ్రీ లలిత్ కుమార్, ఎఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రటరి మడ్డి ఎల్లయ్య గార్లు హాజరు అయి రక్షణ జెండాను ఆవిష్కరించటం జరిగింది. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించి రక్షణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి రక్షణ పక్షోత్సవాలు ప్రతి సంవత్సరము మనం మర్చిపోకుండా గుర్తుచేయుటకు ఒక సమీక్షా లాంటిదని ప్రతి ఒక్కరు రక్షణలో ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. చేసే పనిలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని రక్షణపై అవగాహన తో పనులు చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. రక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయటం జరిగింది. సేఫ్టీ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి రక్షణ మెరుగు పరుచుటకు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో గనిలో రక్షణ మెరుగు పరచుటకు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి చర్చించారు. తదనంతరం రక్షణ కమిటీ సభ్యులు జిడికే 11 ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ 1 సీం కు వెళ్ళి అచ్చటి పనితీరు రూఫ్ మరియు సైడ్ అక్కడ రక్షణకు సంబందించి ఏ విధమైన జాగ్రత్త చర్యలను చేపట్టుచున్నారు తదితర పని ప్రదేశాలను పరిశీలించారు. రక్షణపై ఎంత అవగాహన ఉందో తెలుసుకొనుట కోసం కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జియం సేఫ్టీ ఆర్జీ రీజియన్ మధు సుదన్, యస్. ఓటు జియం చంద్రశేఖర్, ఏజంట్ చిలుక శ్రీనివాస్, కమిటి సభ్యులు పి.శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్,బి దేశాయ్, మహేందర్, షైక్ కమ్రుద్దిన్,, సునీల్ కుమార్, ఆదినారాయణ, వెంకట స్వామీ, గని మేనేజర్ మల్లేశం, గ్రూఫ్ ఇంజనీర్ రాందాస్, ఫిట్ సెక్రటరి నాయిని శంకర్, యునియన్ నాయకులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.




## బదిలీ పై వెల్లిన అధికారికి సన్మానం

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 11; (డిడి 9 వార్త);**

ఆర్జీ1 జియం డి. లలిత్ కుమార్ గారి అధ్యక్షతన ఎజియం ఎక్స్ ప్లొరేషన్ విభాగం, శ్రీ శివనారాయణ గారు బదిలీపై కార్పోరేట్ ఎక్స్ ప్లొరేషన్ విభాగం కు వెళ్లడం సందర్భంగా జియం గారు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. అదే విధముగా ఈరోజు నూతనముగా జాయిన్ అయిన నారయణ మూర్తి డిజియం ఇ అండ్ యం మరియు ఇక్కడే పేని చేస్తూ శాఖ అధిపతిగా భాధ్యతలు స్వీకరించబోతున్న టి. రమేష్ డిజియం జియోలజి ఎక్స్ ప్లొరేషన్, మరియు స్వాగతం తెలియజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా RG1 GM గారు మాట్లాడుతూ, “శివనారాయణ గారికి అన్ని ప్రాంతాల్లో పని చేసిన విస్తృత అనుభవం, అన్వేషణ రంగంలో లోతైన జ్ఞానం ఉంది. కంపెనీ డైవర్సిఫికేషన్, కొత్త బ్లాకుల అభివృద్ధి, భవిష్యత్ ప్రాజెక్టుల నిర్ణయాలలో వీరి సేవలు అమూల్యం. RG1 లో అన్ని డిపార్ట్ మెంట్లతో సమన్వయం అత్యుత్తమంగా నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, మంచి అలవాట్లు, నిబద్ధతతో పనిచేయడం అందరికీ ఆదర్శం” అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో యస్. ఓ. టు జియం శ్రీ చంద్రశేఖర్, అధికారులు ఆంజనేయులు, రమేష్, జితేందర్ సింగ్, వరప్రసాద్, ధన లక్ష్మి భాయి, సాంబశివరావు, వీరారెడ్డి, వేణు, శ్రావణ్ కుమార్, హన్మంతరావు, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## పాలకులారా జర మమ్ములను పట్టించుకోండి..

- **మా...రోడ్డు బాగు చేయండి. సార్ జరా..!**
- **రోడ్డు బాగు చేయాలని కాలనీవాసుల ప్ల కార్డులతో విన్నూత నిరసన**

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 11 : (డిడి 9 వార్త)**

గోదావరిఖనిలోనిన ఫైవ్ ఇంక్లైన్ నుండి విటల్ నగర్ కు వెళ్లే మార్గమధ్యంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, కాలనీవాసులు రోడ్డుపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. కాలనీవాసులు మాట్లాడుతూ.. రోడ్లు గుంతలుగా ఏర్పడడం వల్ల తరచూ ప్రమాదాలు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన కానీ పట్టించుకోవడంలేదని వాపోయారు,వెంటనే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపియాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాలనీవాసులు కటక్ ప్రవీణ్, సంధ్యారాణి, ఉదయ్, జయమ్మ, మేరు లింగయ్య, కప్పల శ్రీనివాస్, శ్రీకాంత్, ఐలయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రలోభాల జోరు..!






- ఊపందుకున్న ప్రచార హోరు
- ఎంత ఖర్చు అయినా పర్లేదు సర్పంచ్ కావాల్సిందే
- దావత్ లో పల్లె జనం ఖుష్
- ఓటర్ల తీర్పే కీలకం

**కాళేశ్వరం డిసెంబర్ 11 (డిడి9 వార్త )**

పల్లెల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల రెండవ విడత ప్రచారం జోరుగా సాగుతోంది. సర్పంచ్ పదవి దక్కించుకోవాలనే పంతం తో వారిలో ఉన్న అభ్యర్థులు ఎంత ఖర్చుఐనా ససేమిరా అంటూ వెనకడుగు వెయ్య డం లేదు సుమీ

**దావత్తో పల్లె జనం ఖుషి**

సర్పంచ్ బరిలో ఉన్న అభ్యర్థులు ప్రొద్దున నుండి టీ, టిఫిన్లు, బిర్యానీలు రెడీ చేస్తున్నారు. ప్రొద్దున మొదటి రౌండ్ సాయంత్రం కాగానే మళ్లి ఓ రౌండ్ ప్రచారం జరిపి మందు, బిర్యానీలు చేతిలో పెడుతున్నారు మరికొందరిని వేరే ప్రదేశాలకు తీసుకెళ్లి దావత్ లతో ముంచెత్తుతున్నారు ఇలా సర్పంచ్ బరిలో ఉండే అభ్యర్థుల పోటా పోటీ దావత్ లతో పల్లె జనం ఖుషి అవుతున్నారు

**ఓటర్ల తీర్పే కీలకం**

పంచాయతీ ఎన్నికలు వస్తే ఊళ్లలో ఉషారు ఉంటుంది కానీ చదువుకునోళ్లు, యువత తీర్పు ఈ సారి కీలకం కానున్నాయి. గ్రామ పంచాయతీలలొ పంచాయతీల అభివృద్ధి కోసం, ఊరికి మంచి పని చేసి వారిని గెలిపించటానికి సిద్ధమవుతూ.. ఓట్లకు నోట్లు తీసుకోకుండా ఊరికి పనికొచ్చే నాయకున్ని ఎన్నుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది

**కాళేశ్వరం ఉప సర్పంచ్ పదివిపైనే అందరి దృష్టి**

కాళేశ్వరం సర్పంచ్ అభ్యర్థి బిసి రిజర్వేషన్ రావడంతో నిరాశకు చెందిన కార్యకర్తలు వార్డు సభ్యులు గా పోటీ చేసి ఉప సర్పంచ్ పదవిని దక్కించుకోవాలని అనుకుంటూ వార్డు మెంబర్ గా పోటీ చేసే అభ్యర్థులు ఎప్పటికప్పుడు ఆయా వార్డు లను రాత్రి పగలు అనే తేడా లేకుండా తిరుగుతూ మందు, విందు తో ఓటర్లను ప్రాలోభాలకు గురించేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ కాళేశ్వరం ఉప సర్పంచ్ పదవి ఎవరికీ వరించేనో చూడాలి మరి....!

## స్వర్ణకార సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే కి వినతి

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 12:**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని స్వర్ణకార సంఘం ప్రతినిధులు, బెంగాలీ వర్కర్ల వల్ల ఎదుర్కొంటున్న సమస్యలతో ఈరోజు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యల వివరాలు శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టంగా ఇలా అన్నారు,స్థానిక స్వర్ణకారుల వృత్తి రక్షణ మా బాధ్యత మీ సమస్యలు నా సమస్యలే. తక్షణ పరిష్కారం కోసం చర్యలు ప్రారంభిస్తా. అంతేకాక స్థానిక స్వర్ణకారుల హక్కులను కాపాడేలా వారి జీవనోపాధిని రక్షించేలా అవసరమైన అన్ని అధికారులతో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంటనే స్పందనతో స్వర్ణకార సంఘం సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.



## మంథని నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికల ఉత్సాహం ఉదయం నుంచే ఓటర్ల రద్దీ

**మంథని డిసెంబర్ 11 (డిడి 9 వార్త);**

మంథని నియోజకవర్గంలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్పూర్ మండలాల్లో ఈరోజు జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు విశేష హంగామాతో జరిగాయి. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ ప్రక్రియ, మండలాల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో ఓటర్ల రద్దీతో చురుగ్గా సాగింది. గ్రామాల్లో ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఉదయం నుంచే తల్లితండ్రులు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో క్యూల్లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించారు.

ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. ఎక్కడక్కడా పోలీసు బందోబస్తు, ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు, రౌండ్లు——ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు చర్యలు తీసుకున్నారు. కొన్నిచోట్ల చిన్నపాటి వాగ్వాదాలు తప్ప ఎక్కడా పెద్దగా అశాంతి నమోదు కాలేదని అధికారులు తెలిపారు. మంథని మండలంలో గ్రామాల వారీగా భారీ ఓటింగ్ నమోదైంది. ప్రతీ గ్రామంలో వర్గపోరు, అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా ఉండటంతో ప్రజల్లో ఎన్నికలపై విపరీతమైన ఆసక్తి కనిపించింది. ముత్తారం మండలంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం తొమ్మిది గంటల నుంచే పెద్ద క్యూలు కనిపించాయి. మానేరు పక్క గ్రామాల వరకు కూడా ఓటర్లు ఆలస్యం లేకుండా వచ్చి ఓటు వేశారు. రామగిరి మండలంలో అభ్యర్థుల ప్రభావం, గ్రామ వర్గాల మధ్య గట్టి పోటీ పోలింగ్ వేగాన్ని పెంచింది. కొన్నిచోట్ల మధ్యాహ్నం వరకు శాతం 60 దాటినట్లు అధికారులు తెలిపారు. కమాన్పూర్ మండలంలో గ్రామాల్లో మధ్యాహ్నం వరకు ఓటింగ్ శాతం క్రమంగా పెరిగి, చివరి గంటల్లో మాత్రం భారీగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ మధ్యాహ్నం 1 గంటకు ముగియనుండగా, చివరి గంటలో ఓటర్లు వేగంగా చేరుకోవడంతో కేంద్రాల వద్ద రద్దీ మరింత పెరిగింది. కోడ్ అమల్లో ఉండటంతో అభ్యర్థులు నేరుగా ప్రభావం చూపకుండా పోలింగ్ కేంద్రాల నుంచి దూరంగా ఉండగా, ఏజెంట్లు మాత్రం చివరి నిమిషం వరకూ ఓటర్లను ప్రోత్సహించటంలో తలమునకలయ్యారు. ముత్తారంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి వలన నాలుగు సమయం దాటిన కౌంటింగ్ ప్రారంభం కాలేదు. దీంతో స్థానిక ప్రజలు అధికారుల సడలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల భవిష్యత్తును నిర్ధేశించే ఈ ఎన్నికల్లో ప్రజలు విస్తృత స్థాయిలో పాల్గొనడం ప్రశంసనీయమని అధికారులు తెలిపారు.